క్లుప్తంగా

నాగార్జునసాగర్ క్లబ్‌ను స్వాధీనం చేసుకోవాలి

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ క్లబ్‌ను నందికొండ మున్సిపాలిటీ స్వాధీనం చేసుకోవాలని బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం క్లబ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా రిక్రియేషన్ ఆఫీసర్స్ క్లబ్‌గా ఉన్న నాగార్జునసాగర్ క్లబ్‌ను వ్యక్తిగత వ్యాపారాల కోసం ఎవరికీ లీజుకు ఇవ్వవద్దని కోరారు. కొంతమంది స్వార్థపరులు క్లబ్ తమదేనని 59జీఓ ప్రకారం దరఖాస్తు చేసుకోగా రెవెన్యూ అధికారులు గుర్తించి నిరాకరించారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రాంబాబు, వెంకటేశ్వర్లు స్థానిక యుకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లను క్రమబద్ధీకరించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

పెద్దవూర : తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించి, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని అంగన్‌వాడీ టీచర్లు డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని ఈ నెల 11వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు శుక్రవారం మండల తహసీల్దార్, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నోటీసు అందించి మాట్లాడారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10లక్షలు, ఆయాలకు రూ.5లక్షలు చెల్లించాలని, రిటైర్మెంట్ వయస్సును 60 ఏళ్లుగా నిర్ధారించాలన్నారు. కార్యక్రమంలో కత్తి శ్రీదేవి, గాలి మంగమ్మ, వసుందర, పర్వేజ్ సుల్తానా, ఎల్లమ్మ, యాదమ్మ, శారద, రజిత, శాంత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ దిష్టిబొమ్మ దహనం

మిర్యాలగూడ అర్బన్: ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో ఏబీవీపీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యుడు వీరన్ననాయక్ మాట్లాడారు. సంగారెడ్డిలో ఎస్‌ఎఫ్‌ఐ జెండాలు, తోరణాలు కడుతున్న ఆ జిల్లా కార్యదర్శి రమేష్‌పై ఏబీవీపీ వారు భౌతికదాడులకు దిగడం దారుణమని అన్నారు. ఇలాంటి దాడులకు ఎస్‌ఎఫ్‌ఐ భయపడదని, తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు మణి, ఆశోక్‌కుమార్, రవీందర్, విజయ్ తదితరులున్నారు.

రోబోటిక్స్‌పై వర్క్‌షాప్



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న బోటోలివ్ సంస్థ ప్రతినిధులు

మిర్యాలగూడ : విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన, మేధోశక్తిని పెంపొందించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ రోబోటిక్స్ వంటి అంశాలపై మూడు రోజుల పాటు వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు పట్టణంలోని అభ్యాస్ టెక్నో స్కూల్ కరస్పాండెంట్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన పాఠశాలలో మాట్లాడుతూ ఏఐ ద్వారా రోబోట్స్ పనిచేసే విధానాన్ని బోటోలివ్ ప్రతినిధులచే ప్రయోగాత్మకంగా విద్యార్థులకు వివరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బోటోలివ్ సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

పెద్దవూర: పులిచర్లను నూతన మండలంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం మండలంలోని జక్కలవారిగూడెం గ్రామంలో మండల సాధన సమితి జేఏసీ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రజలకు మండల ఆవశ్యకతపై అవగాహన కల్పించి మాట్లాడారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు దేవసాని శ్రీనివాస్‌రెడ్డి, గజ్జెల లింగారెడ్డి, కూన్‌రెడ్డి ముత్యంరెడ్డి, బొడ్డుపల్లి వెంకటయ్య, బి.లక్ష్మణ్, సత్యనారాయణ, నాగిరెడ్డి, నరేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, యుగేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెళ్లి కానుక అందజేత

వేములపల్లి : మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన రెమడాల వెంకయ్య కుమార్తె నాగలక్ష్మి వివాహం సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి గ్రామ కల్యాణలక్ష్మి కానుకగా రూ.6,116ను శుక్రవారం అందచేశారు. కార్యక్రమంలో పందుల సైదులు, కానుగు రాములు, జెర్రిపోతుల హరీష్, ఈట శ్రీను, జెర్రిపోతుల యాదగిరి, దేవేందర్, వెంకన్న, దశరథ, శ్రీను, ప్రవీణ్, నాగేందర్ పాల్గొన్నారు.

అధిక ధరలకు అమ్మితే చర్యలు

అడవిదేవులపల్లి : ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు యూరియాను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ శాఖ అధికారిణి జి.అర్చన హెచ్చరించారు. శుక్రవారం మండలం కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. అనంతరం ఎరువుల స్టాక్ రిజిస్టర్లను ఆమె పరిశీలించారు. ఎరువుల దుకాణదారులు యూరియాను అధిక ధరలకు అమ్మవద్దని కోరారు. ఆమె వెంట ఏఈఓలు రావుల నరేష్, మహేష్, డీలర్లు కృష్ణ పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల పాట్లు

- పీఏసీఎస్ కేంద్రాల వద్ద పడిగాపులు
- యూరియా సక్రమంగా అందేలా చూడాలని వేడుకోలు

హాలియా : రైతన్నను యూరియా కష్టాలు వెంటాడుతున్నాయి. యూరియా కోసం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయాల వద్ద పడిగాపులు పడుతున్నారు. శుక్రవారం అనుముల మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయం వద్ద ఇదే పరిస్థితి ఎదురైంది. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న తరుణంలో వరి పొలాలకు వేయడానికి యూరియా లేకపోవడంతో రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతోంది. పీఏసీఎస్ కార్యాలయానికి యూరి యా వచ్చిన విషయం తెలుసుకున్న అనుముల, తిరుమలగిరి (సాగర్) మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 150 మంది రైతులు ఉదయం నుంచే కార్యాలయం వద్దకు చేరుకొని బారులుదీరారు. పరిస్థితిని గమనించి వచ్చిన పోలీసులు రైతులను క్యూలో ఉంచి యూరియా అందేలా చర్యలు తీసుకున్నారు. రైతులకు మూడు బస్తాల చొప్పున పంపిణీ చేశారు. అయినా కొంత మంది రైతులకు యూరియా అందలేదు. పనులు మానుకొని పూట మొత్తం లైన్‌లో నిలబడినా యూరియా దొరకక నిరాశతో వెనుదిరిగారు. అందరికీ యూరియా అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



త్రిపురారం పీఏసీఎస్ కేంద్రం వద్ద నిలబడిన రైతులు



హాలియా : పీఏసీఎస్ కార్యాలయం వద్ద రైతులను క్యూలో నిలబెడుతున్న పోలీసులు

త్రిపురారంలో..

త్రిపురారం : యూరియా వస్తుందని తెలుసుకున్న రైతులు తెల్లవారుజాము నుంచే త్రిపురారం పీఏసీఎస్ కేంద్రం వద్ద బారులుదీరారు. పీఏసీఎస్ కేంద్రాల నిర్వహకులు యూరియా వచ్చినా సమాచారం ఇవ్వడంలేదన్నారు. నిర్వహకులు యూరియాను తమకు ఇష్టమొచ్చిన వారికే ఇస్తున్నారని ఆరోపించారు. రైతుల వద్ద అధిక ధర తీసుకొని, ఒక్క రోజు ముందే టోకెన్లు కేటాయించి, యూరియా లేదని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పీఏసీఎస్ కేంద్రాల్లో నిబంధనల ప్రకారం యూరియాను అమ్మాలని రైతులు వేడుకుంటున్నారు.

కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి శూన్యం

- ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

మాడుగులపల్లి : 60 ఏండ్ల కాంగ్రెస్ హయాంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధి శూన్యమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. మాడుగులపల్లి మండలంలోని గార్లకుంటపాలెం, గోపాలపురం, మాచినపల్లి గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్, ప్రత్యేక అభివృద్ధి నిధులు రూ. 42.60లక్షలతో నిర్మించిన వైకుంఠధామాన్ని, సీసీరోడ్లను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అధికారం దాహంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధిపై చిల్లర ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 30 ఏండ్లు మంత్రిగా ఉన్న జానారెడ్డి ఇక్కడి ప్రజలకు ఏం చేశారని నిలదీశారు. ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఆయా గ్రామాల్లో స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల రామచంద్రారెడ్డి, ఎంపీపీ సలహాదారు పోకల రాజు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దిలీప్ పాల్గొన్నారు.



గుర్రంపోడు మండలం కొప్పోల్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భగత్

బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

గుర్రంపోడు : బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొప్పోలు గ్రామంలో మన ఊరు-మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా పది లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఇతర పార్టీల నుంచి 150 మంది కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు, పార్టీ మండల అధ్యక్షుడు గజ్జెల చెన్నారెడ్డి, రామగిరి చంద్రశేఖర్ రావు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

దేవరకొండ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఆయా మండలాలకు చెందిన 27మంది లబ్ధిదారులకు మంజూరైన మైనార్టీబంధు చెక్కులను అందజేసి మాట్లాడారు. మైనార్టీల సంక్షేమంలోనూ తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు వంగాల ప్రతాప్‌రెడ్డి, మాధవరం సునీతజనార్దన్, నాయకులు మారుపాకుల సురేష్‌గౌడ్, పస్నూరి యుగంధర్ రెడ్డి, వైస్ చైర్మన్ రహత్‌అలీ, చింతపల్లి సుభాష్, ముక్కమళ్ల బాలయ్య, వెలుగూరి వల్లపురెడ్డి, కేసాని లింగారెడ్డి, తదితరులున్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

హాలియా : యాదవ సంఘం ఆధ్వర్యంలో హాలియా పట్టణంలో గురువారం రాత్రి శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీకృష్ణుడి ఊరేగింపు యాత్ర ర్యాలీని నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వెల్‌బేబీ షో, ఉట్లు కొట్టడం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఎమ్మెల్యే నోముల భగత్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొ బహుమతులు పొందారు. విజేతలకు ఎమ్మెల్యే నోముల భగత్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు నల్లబోతు వెంకటయ్య, గౌనీ సుధారాణి రాజా రమేష్ యాదవ్, మాజీ ఎంపీపీ కూరాకుల అంతయ్య, బొలిగొర్ల శ్రీనివాస్ యాదవ్ (ఎన్ఆర్ఐ) యాదవ సంఘం నాయకులు చింతల వెంకటేశ్వర్లు, మనాది రవీందర్ యాదవ్, మన్నెం రంజిత్ యాదవ్, కడారి అంజయ్య యాదవ్, కట్టెబోయిన అనిల్‌కుమార్ తదితరులు ఉన్నారు.



వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే నోముల భగత్

మిర్యాలగూడలో..

మిర్యాలగూడ : యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం యాదవ సంఘం నాయకులను ఆయన ఘనంగా సన్మానించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, పీసీసీ మెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య యాదవ్, యాదవ సంఘం నాయకులు గుడిపాటి కోటయ్యయాదవ్, పొదిల వెంకన్నయాదవ్, వెంకటరమణయాదవ్, సర్నాల వెంకన్న, శివాజీ, ముదిరెడ్డి నర్సిరెడ్డి, పొదిల శ్రీనివాస్, మాలి కాంతారెడ్డి, ఎంఏ.సలీం, ఎంఎ.ఆరిఫ్, లింగయ్య, సైదులు, నరేష్, ఇమ్రాన్, అజయ్ పాల్గొన్నారు.



యాదవ సంఘం నాయకులను సన్మానిస్తున్న కుందూరు రఘువీర్‌రెడ్డి

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

మిర్యాలగూడ టౌన్ : నల్లగొండలో ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాల విద్యార్థినుల ఆత్మహత్యలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని టీఎస్ఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మచ్చ సైదులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం పట్టణంలోని వాగ్దేవి బాలికల జూనియర్ కళాశాలలో టీఎస్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఆత్మహత్యలు వద్దు అనే అంశంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడి తల్లితండ్రులకు పుత్ర శోకం కల్పించవద్దని కోరారు. మహిళలు, విద్యార్థులపై దాడులను నియంత్రించటంలో పాలక ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు రావిరాల నాగేందర్, టీఎస్‌ఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌నాయక్, చావాల వెంకటేశ్వర్లు, యమునా, రాజేశ్వరీ, శ్రీలత, శ్రీలక్ష్మి, సరిత, హాసిని తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మచ్చ సైదులు

అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవం



బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పాత ఊరిలోని నాల్గవ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషకాహార మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధా గర్భిణులు, బాలింతలు తీసుకోవాలిన జాగ్రత్తలు, పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ బూడిద జ్యోతి, ఆయా హసీనా పాల్గొన్నారు.

బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలి

మిర్యాలగూడ టౌన్ : పుట్టిన గంటలోపే బిడ్డకు తల్లి ముర్రుపాలను పట్టించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం.లీలాకుమారి, డాక్టర్ లక్ష్మీప్రసన్న అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రకాశ్‌నగర్‌లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషణ మాసంలో భాగంగా గర్భిణులు, బాలింతలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు శిరీష, జ్యోతి, షబానాభేగం తదితరులున్నారు.

కేఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే



నృత్యం చేస్తున్న విద్యార్థులు

మిర్యాలగూడ అర్బన్: కేఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సీనియర్ విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేకంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భిక్షమయ్య, అధ్యాపకులు నర్సింగ్ కోటయ్య, వెంకటరమణ, నరేందర్‌రెడ్డి తదితరులున్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలం

మిర్యాలగూడ: ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఎం దామరచర్ల మండల కార్యదర్శి వినోద్‌నాయక్ అన్నారు. శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందచేసి మాట్లాడారు. పెరుగుతున్న నిత్యావసర ధరలతో సామాన్య ప్రజలు బతకలేని పరిస్థితిని ప్రభుత్వాలు తీసుకొచ్చాయన్నారు. దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోతున్నప్పటికీ ఉద్యోగ, ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు కృషి చేయడం లేదన్నారు. సాగర్ ఎడమకాల్వ ద్వారా నీటిని అందించి రైతుల ఇబ్బందులను తొలగించాలన్నారు. కార్యక్రమంలో ఎర్రనాయక్, బాలసైదులు, ఖాజామోహిద్దీన్, కోటిరెడ్డి, పాపానాయక్, దయానంద్, గోపి, సుభాని పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది



తిరుమలగిరి : ఉపాధ్యాయుడు పరమేష్‌ను సన్మానిస్తున్న సర్పంచ్ పాపిరెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అల్వాల సర్పంచ్ పెంకీసు పాపిరెడ్డి అన్నారు. మండలంలోని అల్వాల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపోలు పరమేష్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికవ్వడంతో శుక్రవారం పాఠశాలలో ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తూమురుగోటి జ్యోతి, పాపని బాలకృష్ణ, విజయలక్ష్మి, లింగమ్మ, అరుణకుమారి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

త్రిపురారం : అక్షరాస్యత, ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులను ఆ పాఠశాల విద్యార్థులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లావూరి వెంకన్న నాయక్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపి, సైదయ్య, అంజమ్మ, సైదులు, మక్లా నాయక్, మాలోతు దశరథ నాయక్, శ్రీదేవి, శ్రీనివాస్, దుర్గా, మల్లేశ్వరి, లింగయ్య, విజయలక్ష్మి, రాము పాల్గొన్నారు.

బీఎస్పీతోనే అవినీతి రహిత పాలన

పెద్దవూర: బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ)తోనే అవినీతి రహిత పాలన సాధ్యమవుతుందని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు ఆదిమళ్ల వెంకటేష్ అన్నారు. వచ్చే నెల ఒకటో తేదీన హాలియాలో బీఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టనున్న బహుజన సింహగర్జన సభ విజయవంతం చేయడానికి గాను చేపట్టిన సైకిల్ యాత్ర శుక్రవారం పర్వేదుల, జయరాం తండా, కేకేతండా, బాసోని బావితండా, ఊట్లపల్లి గ్రామాల్లో సాగింది. కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బత్తుల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి రమేష్ రాథోడ్, నాయకులు నగేష్, కుక్కమూడి ముత్యాలు, ఆదిమళ్ల సత్యనారాయణ, కొమ్ము రమేష్, జిల్లా మధు పాల్గొన్నారు.



పర్వేదులలో మాట్లాడుతున్న వెంకటేష్

సమస్యల పరిష్కారానికి కృషి



స్థానికులతో మాట్లాడుతున్న నాయకులు

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మందారఘువీర్ (బిన్నీ), రాష్ట్ర నాయకులు కర్ణబ్రహ్మానందరెడ్డితో కలిసి పలు వార్డుల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ టౌన్ అధ్యక్షులు బత్తుల సత్యనారాయణ, మద్దుకూరి రాంబాబు,రాహుల్‌యాదవ్, కట్టెబోయిన చంద్రయ్య, కందుల వెంకటేశ్వర్లు, మధు ఉన్నారు.

ఈటలకు ఘన స్వాగతం

కొండమల్లేపల్లి: దేవరకొండలో నిర్వహించిన బీజేపీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొనేందుకు వెళ్తున్న హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా హైదరబాద్ రోడ్డు నుంచి స్థానిక చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ లాలు నాయక్, బొడిగె సాంభశివగౌడ్, ప్రధాన కార్యదర్శి పేర్ల జితేందర్, బాలులాల్, కుంభం యాదగిరి, వరికుప్పల వెంకటయ్య, కొత్త అఖిల్, భరత్‌కుమార్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

వేములపల్లి: మండలంలోని ఎరుకులగుట్టకు చెందిన ఐద్వా మాజీ మండల అధ్యక్షురాలు నామ సారమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సారమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు పాదూరి గోవర్ధని, ఐద్వా నాయకురాలు పోలెబోయిన వరలక్ష్మి తదితరులు ఉన్నారు.

మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలి



మట్టి విగ్రహాలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

మిర్యాలగూడ: పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణం రైతువేదిక వద్ద ప్రకృతి ప్రేమికుడు సురేష్‌గుప్తా ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాలను ఆమె పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

హోంగార్డు రవీందర్‌కు నివాళి

మిర్యాలగూడ అర్బన్: హోం గార్డు రవీందర్ మృతికి స్థానిక హోంగార్డులు పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో హోం గార్డు యూనియన్ అధ్యక్షుడు కోడిరెక్క కిరణ్ ,హోం గార్డులు యాదగిరి, నరసింహ, రషీద్, సైదులు, అన్వర్ పాల్గొన్నారు.



మిర్యాలగూడ పట్టణంలో రవీందర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న హోంగార్డులు

ఆలయాల్లో శ్రావణ మాస పూజలు

హాలియా : శ్రావణ మాస చివరి శుక్రవారం సందర్భంగా సాయి ప్రతాప్ నగర్‌లో ఉన్న స్వయం భూ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి గోవర్ధనా రాఘవాచార్యులు, శ్రీరామ చార్యులు ఆధ్వర్యంలో ఆలయంలో శ్రీమహాలక్ష్మి యాగం, భగవత్ ఆరాధన, విశ్వక్షేణ పూజ, వాసుదేవ పుణ్యాహవాచనం, మూర్తి కుంభ ఆవాహన, మూల మంత్ర హోమం తదితర పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు కంచర్ల గురువారెడ్డి, గార్లపాటి శేఖర్, నాగార్జున్‌రెడ్డి, చంద్రకళ ఉన్నారు.

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శ్రావణమాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని అష్టోత్తర శతకలశాభిషేక వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి భాస్కరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు పూరి జనార్దన్, కాంశెట్టి పాండరయ్య, సోమ జగన్, చుండూరు వెంకటేశ్వర్లు, చల్లా ధనుంజయ్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు చింతపల్లిలో మంత్రి పర్యటన

చింతపల్లి : చింతపల్లి మండలంలో శనివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పర్యటించనున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో జరగనున్న పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు.

లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవాలి

మిర్యాలగూడ అర్బన్: లోక్ అదాలత్‌ను ఉపయోగించుకుని పెండింగ్ కేసుల నుంచి విముక్తి పొందాలని వన్‌టౌన్ సీఐ పి.రాఘవేందర్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పెండిగ్‌లో ఉన్న కేసులను లోక్ అదాలత్‌లో తక్కువ ఫైన్‌తో పరిష్కారం చేసుకోవచ్చని పేర్కొన్నారు.

సమాజ మార్పునకు విద్య దోహదం

మిర్యాలగూడ టౌన్ : సమాజ మార్పునకు విద్య ఎంతో దోహదపడుతుందని భావ చైతన్య వేదిక కన్వీనర్ సమీర్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ క్యాంపులో గల బకల్‌వాడీ ప్రభుత్వ పాఠశాలలో లీగల్ క్లబ్ ఆధ్వర్యంలో చిల్డ్రన్ లైబ్రరీయన్‌లో అక్షరాస్యత దినోత్సవం నిర్వహించారు. అనంతరం క్లబ్ ఆధ్వర్యంలో సమీర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో బకల్‌వాడీ లీగల్ క్లబ్ ఇంచార్జీ కస్తూరి ప్రభాకర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఉమాశంకర్ పాల్గొన్నారు.

నిహారికకు పరామర్శ

నాగార్జునసాగర్: నందికొండ మున్సిపాలిటీలో ఇటీవల కుక్కల దాడిలో గాయపడిన నిహారిక(5) నల్లగొండలోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. సామాజిక మాధ్యమాల ద్వారా విషయం తెలుసుకున్న నినస్ దాసరి (వీబీఎన్) నిహారికను, వారి కుటుంబ సభ్యులను శుక్రవారం పరమార్శించారు. వారికి రూ.15వేల నగదును అందజేశారు. త్వరలో కోలుకోవాలని ఆకాంక్షించారు.

సాగర్ అసెంబ్లీ బీజేపీ టికెట్‌కు దరఖాస్తు

గుర్రంపోడు : సాగర్ నియోజకవర్గ బీజేపీ టికెట్‌కు దరఖాస్తు చేసుకున్నట్లు గుర్రంపోడు మండలంలోని మక్కపల్లి గ్రామానికి చెందిన ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు మునుకుంట్ల రాజేష్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం గుర్రంపోడులో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రైవేట్ ఉద్యోగుల సంక్షేమ సంఘాన్ని స్థాపించి తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించానని తెలిపారు.

బీసీలకు 60ఎమ్మెల్యే సీట్లు ఇవ్వాలని వినతి

మిర్యాలగూడ టౌన్ : రాబోయో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి బీసీలకు 60 సీట్లు కేటాయించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ శుక్రవారం హైదరాబాద్‌లో ఆ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ మొదటి నుంచి బీసీలు కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉన్నారని పేర్కొన్నారు.

అవగాహన పెంచుకుంటే అనారోగ్యం దరిచేరదు

మిర్యాలగూడ అర్బన్ : ఆరోగ్యంపై అవగాహన పెంచుకుంటే అనారోగ్యం దరిచేరదని ప్రముఖ క్యాన్సర్ డాక్టర్ చతిర్వేది అన్నారు. రోటరీక్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం క్యాన్సర్ నిర్ధారణ ఉచిత శిబిరం స్థానిక ఏరియా ఆస్పత్రిలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శిలు గొనుగుంట్ల సుబ్రమణ్యం, రేపాల అంతయ్య, గౌరు దయాకర్, రంగా హరినాద్, మాదవరావు, రామ్మూర్తి, రామకృష్ణ, శ్రీనివాస్ ఉన్నారు.

దక్షిణ తెలంగాణపై సవతి తల్లి ప్రేమ

హాలియా : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దక్షిణ తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని టీడీపీ నల్లగొండ జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హాలియాలో ఆ పార్టీ సాగర్ నియోజకవర్గ ఇంచార్జ్ మువ్వ అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సాగర్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల సమయంలో నెల్లికల్లు లిఫ్ట్‌ను కుర్చీ వేసుకొని పూర్తి చేస్తా అని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. సమావేశంలో మంద తిరుపతయ్య, సైదులు, కంచర్ల వెంకన్న, పాపాయ్య, నాగవర్ధన్, పెద్ద నారాయణ, తులసీ రాం ఉన్నారు.